

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,6 ఫిబ్రవరి 2026

8 పేజీలు


### ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే

# కుటుంబాలు అభివృద్ధి

**- అక్షర ఆంధ్ర కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక గానుగుల పేట 25వ నెంబరు వార్డు సచివాలయం వద్ద గురువారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మికంగా సందర్శించారు. విద్యను అభ్యసిస్తున్న మహిళలతో మమేకం అయ్యి ప్రతిరోజు వస్తున్నారా, ఇప్పటివరకు ఎంతవరకు నేర్చుకున్నారు, మీరు ఈ వయస్సులో చదువుకోవడం ఆనందంగా ఉందా, ఇబ్బందిగా ఉందా, మీకు చదువువస్తుందని ధైర్యం కదిలిందా, ఇలాపలు ప్రశ్నలను అడిగిసమాధానాలు రాబట్టారు. జిల్లా కలెక్టరు స్వయంగా పాఠాలు చెప్పి,వారితో చదివించి,పరీక్షలు పెట్టి,వాటిని స్వయంగా పరిశీలించి ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టరు చెప్పడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అటెండెన్స్ ఎందుకు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అన్ని సెంటర్లో అటెండెన్స్ రిజిస్టరు తప్పనిసరిగ్గా పెట్టాలని వయోజన విద్య డిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని చదువురాని వారి కోసం ఏర్పాటు చేసిందని, రోజువారీ కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత రాత్రి వేళల్లో చదువుకోడానికి ఒక చక్కని అవకాశం కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ప్రతి ఒక్కరూ కనీస విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను కూడా అభ్యాసకులకు అందించడం జరిగిందని, దీని ద్వారా చదవడం,వ్రాయడం,చిన్న పరీక్షలు సులువుగా వ్రాసే ధైర్యం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టరు జి.సి.హెచ్. ప్రభాకర్, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాప్, తహశీల్దారు కె.గాయత్రి దేవి, వార్డు సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్ టీచర్లు కుమార ధనలక్ష్మి,అట్టాడ ఇందిరాదేవి, భౌరోతు రాజేశ్వరి, పొట్నూరి వెంకట సత్యనాగలక్ష్మి, వార్డు పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

### 'మండలి' చైర్మన్ కుమారుడి వివాహ వేడుకల్లో

# మాజీ సీఎం జగన్

- జనసంద్రంగా మారిన భీమవరం
- వైసిపి నేతల,కార్యకర్తల కేరింతలు



**భీమవరం,మేజర్‌న్యూస్ :**పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడు చిట్టిరాజు,తేజ రిషితల వివాహ వేడుకకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరయ్యారు. దీనితో పట్టణం జనసంద్రంగా మారింది.ఆయనరాకతో హెలిప్యాడ్ పరిసరాలు ,పెద అమిరం ప్రాంతంమొత్తం అభిమానులు, పార్టీ శ్రేణులతో కిటకిటలాడింది .హెలిప్యాడ్‌కు చేరుకున్న జగన్‌కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తమ అభిమాన నేతను ఒక్కసారైనా చూడాలని,కరచాలనం చేయాలని పెద్ద ఎత్తున పోటీపడ్డారు.నినాదాలు,హర్షధ్వానాల మధ్యఆయన పెద అమిరంలోని శ్రీరాధాకృష్ణ కన్వెన్షన్

- తరువాయి 2లో..

### తహసిల్దార్ కార్యాలయం

# ఆకస్మిక తనిఖీ

**- పట్టాదారు పాసు పుస్తకాల ప్రక్రియ పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** రైతులకు పంపిణీ చేసే పట్టాదార్ పాస్‌పుస్తకాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు ఆదేశించారు.భీమవరం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈసందర్భంగా కార్యాలయం పాత రికార్డులను పరిశీలించారు.ముఖ్యముగా ప్రస్తుతం రైతులకు జారీచేసే పట్టాదారు పాసు పుస్తకములు వెరిఫికేషన్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.రైతులకు జారీ చేసే పట్టాదారు పాసు పుస్తకాలులో నమోదైన భూ వివరాలు సర్వే నెంబర్లు, విస్తీర్ణం, యజమానిపేరు,తదితరఅంశాలు క్షేత్రస్థాయి లో ఉన్న వాస్తవాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని జిల్లా కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకములలో ఎలాంటి పొరపాట్లుజరగకుండాజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అత్యంత కీలకమైన పత్రాలని అన్నారు. వీటిలో ఏచిన్న తప్పు

- తరువాయి 2లో..

### స్కూల్ బస్సు బోల్తా ..

# నలుగురు విద్యార్థులకు గాయాలు

- మర్లపాలెం - గుడిపాడు రహదారి వద్ద ఘటన
- పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు









**చాట్రాయి, మేజర్‌న్యూస్:** చాట్రాయి మండలంలోని మర్లపాలెం-గుడిపాడు రహదారి వద్ద గురువారం ఉదయం స్కూల్ బస్సుబోల్తా పడినఘటన తల్లి దండ్రులలో ఆందోళన కలిగించింది. విస్సన్నపేట శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలకు చెందినస్కూల్‌బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయే క్రమంలో అదుపు తప్పి రోడ్డుపక్క పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. బస్సు బోల్తా పడిన

- తరువాయి 2లో..

## వైయస్ జగన్‌కు స్వాగతం పలికిన ముదునూరి



**భీమవరం /నర్సాపురం,మేజర్‌న్యూస్:** శాసనమండలి చైర్మన్ కొయ్యే మోసేన్ రాజు కుమారుడి వివాహానికి భీమవరం వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు స్వాగతం పలి కారు. గురువారం చినమ్మిరం లోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో ఈ వివాహం జరిగింది. హెలిపాడ్ సమీపంలో జిల్లాలోని వైసీపీ ముఖ్య నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ముదునూరి ప్రసాద్ రాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమన్వయంతో పవర్‌పేట రైల్వేగేటు బ్రిడ్జి నిర్మాణం





– పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి,రైల్వే అధికారులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు నగర ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే పవర్ పేట రైల్వేగేటు వద్ద నిర్మించే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగితే అనుకున్న ప్రయోజనాలు పొందవచ్చునని ఏలూరు ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి పేర్కొన్నారు. పవర్ పేట రైల్వేగేటు వద్ద ఆర్వోబి నిర్మాణానికి సంబంధించి డిపిఆర్ ఖరారు చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలనను గురువారం నిర్వహించారు.ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా చైర్మన్ పెద్దిబో యిన శివప్రసాద్‌తో పాటూ వివిధ శాఖల అధికారులు ఆ ప్రాంతంలో పరిశీలన జరిపారు.ఎన్నో ఏళ్ళుగా ఈ సమస్య పరిష్కారానికి ఎంతో మంది ప్రజాప్రతినిధులు కృషిచేస్తామని చెప్పారే తప్ప,తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. దీంతో ఇక్కడ బ్రిడ్జి నిర్మాణానికి ప్రాథమిక అనుమతులు లభించడంతో డిపిఆర్ సిద్ధంచేసే పనిలో అధికారులు ముందడుగు వేశారు. దీనిలో భాగంగానే గురువారం ఆ ప్రాంతంలో పర్యటించి ఎక్కడ వరకూ ఆర్వోబి నిర్మిస్తారు, సర్వీసు రోడ్లు ఏ పక్కన వస్తాయి తదితర అంశాలను పరిశీలించారు. కొన్నిచోట్ల మార్కిం గ్‌లు కూడా చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి రైల్వే అధికా రులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్,తహశీల్దార్ గాయత్రీ దేవి,రైల్వే,ఆర్అండ్‌బి,రెవెన్యూ, కార్పొరే షన్ అధికారులు పాల్గొన్నారు.

# నింగికి ఎగసిన ఎన్.ఆర్.ఐ.రాకెట్

– కళాశాలలో ఎంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్లో ప్రత్యేక ఆకర్షణ

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** పోతవరపాడు గ్రామ సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీలో గురువారం ఇన్ అసోసియేషన్ విత్ అకడమీ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ కమ్యునికేషన్ హైదరాబాదు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ. కళాశాలలో ఎంగ్ సైంటిస్ట్ కాంక్లేవ్ లాంచనంగా డా॥ బి. వెంకట్రామన్, ప్రముఖ శాస్త్రవేత్త ,మాజీ డైరెక్టర్ ఐ.జి. కార్ కల్పకం, తమిళనాడు ముఖ్య అతిథిగా విచ్చేసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా' ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేషన్స్ ,ఔట్ ఆఫ్ బాక్స్ ఆలోచనలతో దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రయోగాలుచేసి దేశాభివృద్ధికి తోడ్పాడాలని తెలిపారు.ఈ సదస్సుకు విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి మరో డి.ఆర్.డి.ఓ. సైంటిస్ట్ డా'ఎన్. కిషోర్ నాథ్, శాస్త్రవేత్త డా' ఐ.వి.మురళీకృష్ణ,ఎ.పి. యస్.సి.హెచ్.ఇ., వైస్ చైర్మన్ డా'విజ య భాస్కర్ ప్రసంగించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ట్రస్ట్ టెక్నాలజి ప్రైవేట్ లిమిటెడ్, గజియాబాద్,ఎన్.ఆర్.ఐ. సంయుక్త ఆధ్వర్యంలో రాకెట్ తయారీ, లాంచింగ్పై కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్షాపు నిర్వహించి, తదనంతరం రాకెట్ను లాంచనంగా ప్రయోగించారు. కళాశాల లో ఉన్న 6వేల మంది విద్యార్థులు ఈ అద్భుత ఘటాన్ని, అనుభవాన్ని ఆశ్వాదిస్తూ,విజ్ఞానాన్ని పెంపొంది చుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా'సి.నాగభాస్కర్,సి.ఇ.ఓ.ఎమ్. తేజ్ సాయి,అకడమిక్ డైరెక్టర్ డా'జి. సాంబశివ రావు, ఎ.యస్.టి.సి. సెక్రటరీ డా' సి. ఎల్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## బలివే శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు



పెదవేగి,మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాటు చేస్తున్నామని పెదవేగి సీఐ సిహెచ్ రాజశేఖర్ తెలిపారు. బలివే ఉత్సవాలకు సంబంధించి తమ్మిలేరులో జరుగుతున్న పనులను పోలీసులు గురువారం సాయంత్రం పరిశీలించారు. మహాశివరాత్రి పర్వదినాన తమ్మిలేరులో పుణ్యస్నానాలు చేయడానికి భక్తులు వేలాదిగా తరలివస్తరని ఆ సమయంలో వారికి ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. వేలాదిగా జనం తరలివచ్చే సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాల్సి ఉందన్నారు. వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ జామ్ కాకుండా, చేయాల్సిన మార్పులతోపాటు మరీ ముఖ్యంగా స్నానాలు చేసే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసు సిబ్బందితోపాటు వాలంటీర్ల సేవలనుకూడా వినియోగించుకుంటామని సీఐ తెలి పారు, నీలతోపాటు పెదవేగి, ముసునూరు, పెదపాడు, దెందులూరు ఎస్సైలు ఎం. హరిగోపాల్, చిరంజీవి, గ్రీసు, శివాజీ ఉన్నారు.

# చదువుతోపాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

– మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మాణి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటుసృజనాత్మకత కలిగి ఉంటేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కం అమ్మాణి అన్నారు. గురువారం పట్టణంలోని పీచు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాయల్ వశిష్ట క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వ్యక్తిత్వ వికాసం కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కుల సాధనే లక్ష్యంగా కాకుండా సృజనాత్మకతతో మెలగాల న్నారు.ప్రత్యేకంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు సెల్ ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో రాయల్ వశిష్ట క్లబ్ అధ్యక్షుడు జక్కం బాబ్జి మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో చదువుకునే విద్యార్థులకు మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నా మన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు , విద్యా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జిల్లెళ్ళ రేచల్ సుచేత, కౌన్సిలర్ బొమ్మిడి సూర్యకుమారి కృష్ణమూర్తి, తోట శ్రీధర్ (నాని), కొప్పినేని కుమార్,పావిరాల దేశయ్య, ఆరేటి మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## 'మండలి' చైర్మన్ కుమారుడి వివాహ వేడుకల్లో మాజీ సీఎం జగన్

మొదటిపేజీ తరువాయి

హాల్‌కు చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి కల్యాణ వేదిక వరకు ఆయన ప్రయాణం ఒక జైత్రయాత్రను తలపించింది.కల్యాణ వేదికపై నూతన వధూవరులు చిట్టిరాజు,తేజ రిషితలను జగన్ హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.వారివైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ వివాహ వేడుకకు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రులు తానేటి వనిత, కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్సీలు వంకా రవీంద్రనాథ్, కవురు శ్రీనివాస్‌తో పాటు పలువురు వైసిపి నేతలు, కార్యకర్తలు జగన్‌కు ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుక రాజకీయ,సామాజిక ప్రముఖుల సందడితో ఉత్సవ వాతావరణంలో కొనసాగింది.భారీగా తరలివచ్చిన జనాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షించారు. మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుటుంబంతో జగన్‌కు ఉన్న ఆత్మీయ అనుబంధం ఈ వివాహ వేడుకలో స్పష్టంగా కనిపించింది.

## తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

మొదటిపేజీ తరువాయి

పడిన సంబంధిత రైతు ఇబ్బందులు పడతారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే రైతులకు పాసుపుస్తకాలు జారీ చేయాలని అన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు వెరిఫికేషన్ ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## స్కూల్ బస్సు బోల్తా .. నలుగురు విద్యార్థులకు గాయాలు

మొదటిపేజీ తరువాయి

ప్రదేశంలో కందకం ఉండటం, బస్సు పల్టీలు కొట్టకపోవడం విద్యార్థుల అదృష్టమనే చెప్పాలి.ప్రమాద సమయంలో బస్సులో 16 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు గాయ పడ్డారు. ఒక విద్యార్థికి పళ్లు విరిగినట్లు, మరొకరికి చెయ్యివిరిగినట్లు, ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. ప్రమాదం గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి గాయ పడిన పిల్లలను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే విద్యార్థులు తల్లిదండ్రులు సైతం సంఘటన స్థలానికి చేరుకున్నారు. అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలు మినహా ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఉదయం సమయంలో మంచు కురుస్తున్న కారణంగా వాహనదారులు లైట్లు వెలిగించుకుని, నెమ్మదిగా రాకపోకలు సాగించాలని పోలీసులు తెలియజేస్తున్నారు.

## కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని ధర్నా



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** కొత్త ఉపాధి హామీ చట్టం వీబి జి రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి సమర్పించారు. 2025 ఉపాధి హామీ బిల్లు 197 ను ఉపహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ స్కీమ్ రద్దు చేసి పాత ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్వీ విడి ప్రసాద్, మడివి దుర్గారావు,ధర్మల రమేష్ ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాడువాయి మహాశివరాత్రి కి ఏర్పాట్లు పారదర్శకంగా ఉండాలి





– క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏఎస్‌పి సుస్మిత

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని తాడువాయి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి శివాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లను జంగారెడ్డిగూడెం ఏఎస్పి సుస్మిత.ఆర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుపై ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శివాలయం వద్ద స్వామివారిని దర్శన ఏర్పాట్లు, భక్తుల తోపులాట లేకుండా, క్రమశిక్షణతో ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా పటిష్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఎండ నుండి ఎండ తాకిడికి భక్తులు గురికాకుండా ఉండేందుకు ఆలయ ప్రాంగణంలో తగినన్ని చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. జల్లేరు వాగు వద్ద ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి దేవస్థానం వారు వాగులోకి భక్తులు ఎవరూ దిగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్కడ హెచ్చరిక బోర్డులు,తగినంత సిబ్బందిని నియమించాలన్నారు. నిఘా, నిరంతర పర్యవేక్షణకు ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాడువాయి గ్రామం నుండి ఆలయం వరకు మార్గం ఇరుకుగా ఉన్నందున ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యేక మార్గాలను,వన్ వే కేటాయించాలి. వాహనాల పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు తెలపాలన్నారు. భక్తులకు ఎప్పటికప్పుడు మైకుల ద్వారా సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ, భక్తులకు సేవే పరమావిధిగా పనిచేయాలని ఏఎస్పి సుస్మిత సూచించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం.వి సుభాష్, ఎస్సై వీరప్రసాద్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఉప్పునూతుల పుల్లారావు, పిన్నమనేని నాని తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తూ కో కర్యులర్ యాక్టివిటీస్‌లో భాగంగా స్కూల్ లో శిక్షణ పొందుతూ ఇతర ప్రదేశాలకు వెళ్లి ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో పాల్గొని చక్కటి బహుమతులను సాధించారు. గత నెలలో వైజాగ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు పవిత్ర (6త),వియాన్ (4త) గోల్డ్ మెడల్ ను ,కార్తికేయ (5త ),జు వైరా (2త)బ్రాంజ్ మెడలను గెలుచుకొని ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విజేతలైన విద్యార్థులను గురువారం స్కూల్ యాజమాన్యం ఏజీఎం పార్థసారథి రీజనల్ ఇన్చార్జి ఉదయభాస్కర్ ,స్కూల్ ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, ఏవో కె శ్రీనివాసరావు అభినందించారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు అకాడమిక్ జోన్ ఆలీ సి బ్యాచ్ ఇంచార్జి శివ సుబ్రహ్మణ్యం, ప్రైమరీ ఇన్చార్జి రజిని,ఉపాధ్యాయుల బృందం పాల్గొని అభినందించారు.

# మేడిపల్లి స్వామికి టీడీపీ నాయకుల నివాళులు



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** ఇటీవల పామయిల్ తోటలో విద్యుత్ ఘాతానికి గురై మరణించిన వీరంపాలెంకు చెందిన టీడీపీ కార్యకర్త దివంగత మేడిపల్లి స్వామి చిత్ర పటానికి గురువారం మండల టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. వీరంపాలెంలోని స్వామి స్వగృహానికి వెళ్లిన టీడీపీ నాయకులు స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామికి చిత్ర పటానికి నివాళులు అర్పించిన వారిలో కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, తడికలపూడి సొసైటీ ఛైర్మన్ తూతా బాలాజీ కుమార్, కొమ్మిన నవీన్ కృష్ణ, గూడపాటి లక్ష్మీనారాయణ, తమ్మినేని సత్యనారాయణ, జుజ్జురి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన : చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సొంత అజెండాలో బ్లడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి విమర్శించారు. స్థానిక చైర్ పర్సన్ ఛాంబర్‌లో నాగలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రులు జోగి రమేష్,అంబటి రాంబాబుపై పెట్రోల్ బాంబులు దాడి చేయడం, ఆడవాళ్ళని ఇబ్బంది పెట్టడం ఇది రెడ్ బుక్ రాజ్యాంగం అని, ప్రతిరోజు ఒక అంశంగా జరుగుతోందని ఆరోపించారు. టిడిపి అరాచక పాలనలో తర్వాత బలి అయ్యేది ప్రజలేనని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా అరాచకాలు ఆపి ప్రజలకు సుస్థిరమైన పాలన అందించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పట్టణ వైసిపి మాజీ అధ్యక్షులు చిటికెన అచ్యుతరామయ్య,వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి),కౌన్సిలర్ మానవత రమణమూర్తి మాట్లాడుతూ గత వారం రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పై తీవ్రంగా ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉగ్గం దుర్గాప్రసాద్,నేకూరి కిషోర్, లోకారపు వెంకటేశ్వర రావు (ఎన్.వి.ఆర్.) పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి మాగంటి బాబుకు ఎమ్మెల్యే బడేటి శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి,ఏలూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) పుట్టినరోజు సందర్భంగా ఆయన ఇంటి వద్ద శుభాకాంక్షలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మట్టి నమూనాల సేకరణ కార్యక్రమం



**చాట్రాయి,మేజర్ న్యూస్:** మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు భూముల్లో మట్టి నమూనాలను సేకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.శివశంకర్ తెలిపారు. మండలంలో 1,080 మట్టి నమూనాలను సేకరించుటకు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామస్థాయి అగ్రికల్చర్, ఉద్యానవన అసిస్టెంట్లు,పకృతి వ్యవసాయం సిబ్బంది కలిసి మట్టి నమూనాలను సేకరించాలని ఆదేశించారు. మట్టి నమూనాలను, భూసార పరీక్ష కేంద్రాల ద్వారా పరీక్ష చేయించడం ద్వారా రైతులకు వారి భూముల నందు మట్టిలోని నిక్షేప్తం అయినా నత్రజని, భాస్వరం, పోటాష్ ముఖ్యంగా సేంద్రీయ కార్బన్ శాతం ఎంత ఉందో తెలుస్తుందన్నారు. తద్వారా రైతులు దాని ద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై మక్కువ చూపించి రైతులు పకృతి వ్యవసాయంపై దృష్టి సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందే రాంబాబు,పలగాని చక్రధర్ రావు పాల్గొన్నారు.

# చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే పోతన అప్పారావు

– సిపిఐ నేతలు డేగ ప్రభాకర్,మన్నవ కృష్ణ చైతన్య



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలు అందించడం ద్వారా అమరజీవి పోతన అప్పారావు ఖ్యాతిని పొందారని ఆయన అందించిన నిస్వార్థ సేవలు ఫలితంగానే జంగారెడ్డిగూడెం ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. అమరజీవి సిపిఐ సీనియర్ నాయకులు పోతన అప్పారావు సంస్మరణ సభ బుధవారం జంగారెడ్డిగూడెం మండలం టెక్కినవారిగూడెంలో జరిగింది. మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు అధ్యక్షతన జరిగిన సభలో డేగ ప్రభాకర్,మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ విస్తృతిలో అప్పారావు పాత్ర చిరస్మరణీయమని,పార్టీకి అంకితమై పనిచేసిన నాయకుడని కొనియాడారు. జంగారెడ్డిగూడెం ఏరియాలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన ఉత్తమ కమ్యూనిస్టు అని ప్రజా పోరాటంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైన వెనకడుగు వేయని ధైర్యశాలి అని, టెక్కినవారిగూడెం లో జన్మించిన అప్పారావు ఎత్తిన ఎర్ర జెండా దించకుండా తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలోని అప్పారావు కొనసాగారని అన్నారు.నేటితరం కమ్యూనిస్టులకు అప్పారావు ఆదర్శమని వారు అన్నారు.ఈ సభలో సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా మాజీ కార్యదర్శి,సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము,కంచర్ల గురవయ్య,న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సరియం రామ్మోహన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు టివిఎస్ రాజు, దొంతా కృష్ణ,కొప్పుల నాగరాజు,తాడిగడప ఆంజనేయరాజు,సబ్బి కనకారావు,బి.ఎన్ సాగర్, కుంచె వసంతరావు,బేతి కిషోర్,గొలిమే బాలయేసు, కృష్ణ బాబు, చిలంతరాజుల శ్రీనివాసు, జగన్నాద హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# 17 నుండి 24 వరకు నులి పురుగులు నివారణ మాత్రల కార్యక్రమం





– జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది పిల్లలకు అల్బెన్డాజోల్ పంపిణీ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణ లో భాగంగా ఈనెల 17 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని 1 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా నులిపురుగులు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ మందు పంపిణి కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 3,73,873 మంది 1 నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారికి ఈనెల 17 నుండి 24వ తేదీ వరకుక్ ఆల్బెండజోల్ నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం 4, 08, 012 అల్బెన్డాజోల్ టాబ్లెట్స్ సిద్ధం చేయడం జరిగిందన్నారు.కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం, మురుగు చేతుల ద్వారా లార్వా చర్మం లోపలికి చొచ్చుకు పోవడం వల్ల వీటి సంక్రమణ వల్ల అనారోగ్యంకి గురవుతారని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటిని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పరీక్షించాలన్నారు. 1–2 సం.రంల వయస్సు గల వారికి 200 గ్రాముల మోతాదు, 2–19 సం.రం. వయస్సు గల వారికి 400 గ్రాముల మోతాదు వేసుకోవాలన్నారు. మాత్రలను సురక్షితమైన త్రాగునీటితో మాత్రమే వేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలోని 2221 అంగన్వాడీ కేంద్రాలలో 70 వేల 625 మంది పిల్లలకు, 2404 పాఠశాలల్లోని 2,55,207 మంది,184 కళాశాలల్లోని 46,281 విద్యార్థులకు, 1760 మంది చిన్నపిల్లలకు మొత్తం 3 లక్షల 73 వేల 873 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మాత్రలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు నలిపురుగు మాత్రలు వేయించి వారి ఆరోగ్యం పరిరక్షించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా.పి .జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, ఎన్ సిడి జిల్లా ప్రోగ్రాం ఆఫీసరు నరేంద్రకృష్ణ,జెడ్పి సిఇఓ శ్రీహరి, నగరపాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాప్,డిఇఓ వెంకటలక్ష్మమ్మ,ఐసిడిఎస్ పిడి శారద,ఎస్. వెంకటకృష్ణ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి రామ్ కుమార్,సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

– రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ , టిడిపి ఇన్ ఛార్జ్ బొరగం



**బుట్టాయిగూడెం : మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ,టిడిపి ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరవ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని బుసరాజు పల్లి క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్య లను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరి స్తామని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ దృష్టికి తీసుకువెళతామని ఆయన తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

# అర్బన్ రి సర్వేపై సమావేశం : కమిషనర్ ఏసుబాబు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కార్యాలయంలో సచివాలయం సెక్రటరీలకు మున్సిపల్ కమిషనర్ ఎమ్. ఏసుబాబు అధ్యక్షతన అర్బన్ రి సర్వే పై సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ రీ సర్వేలో భాగంగా రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ గా తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఎంపిక అయ్యిందన్నారు. ల్యాండ్ రికార్డ్స్ లు, ఓనర్ షిప్ రికార్డ్స్ లో పెండింగ్ ఉన్న వర్క్ కంప్లీట్ చేయాలన్నారు. వార్డు లెవెల్ లో ఇప్పటికీ డాక్యుమెంట్ ఇవ్వని ల్యాండ్ లేదా బిల్డింగ్ యజమానులు మీ దగ్గర సచివాలయంకి వెళ్లి ఇంటి డాక్యుమెంట్స్ సబ్మిట్ చేసి మీ ఆస్తికి సంబంధించిన వివరాలు సరిచూసుకోవాలని తెలిపారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ దేశం లోనే మోడల్ ప్రాజెక్ట్ గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి సీతారాం మేనేజర్ రవి సుధాకర్ ,రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్ నాగరాజు, సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా 3 బార్లు కేటాయింపు





– జిల్లా కలెక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో నరసాపురంలో 1, తణుకులో 2 ఏర్పాటు

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం కలెక్టరేట్ పిజి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నరసాపురంలో 1, తణుకులో 2 మొత్తం మూడు మద్యం బార్లను జనరల్ కేటగిరీలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసి కేటాయించడం జరిగింది. నరసాపురం మద్యం బార్ కు లాటరీ పద్ధతి ద్వారా అంగర వరప్రసాద్ ఎంపిక కాగా,రిజర్వ్ వన్ అండ్ టు అభ్యర్థులుగా శ్రీరామకృష్ణ, బొలిశెట్టి నాగ వెంకట సత్యనారాయణ లు ఎంపిక కావడం జరిగింది. ఒకవేళ అంగర వరప్రసాద్ నిర్ణీత ఫీజు చెల్లింపు చేయని పక్షం లో, వరుస క్రమంలో రిజర్వ్ అభ్యర్థులకు బార్లు కేటాయింపు జరుగుతుంది. తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు మద్యం బార్లకు విడివిడిగా రెడ్డి వీర వెంకటరత్నం, జుజ్జువరపు సత్య నారాయణ ఒక్కొక్కరు నాలుగు దరఖా స్తులు వేయడంతో వారిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మొత్తం ఎనిమిది మద్యం బార్లకు టెండర్లు పిలవగా ఈరోజు లాటరీ ప్రక్రియలో నరసాపురం 1, తణుకు 2 మొత్తం 3బార్లను కేటాయించగా, ఇంకా తాడేపల్లిగూడెంలో నాలుగు, తణుకులో ఒకటి మొత్తం 5 మద్యం బార్లకు ఎవరు దరఖాస్తు చేసుకోలేదు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.వి ప్రసాద్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె.బలరామరాజు, కళ్యాణ్ చక్రవర్తి, రమేష్, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగ,పెన్షనర్ల బకాయిలు చెల్లించేందుకు చర్యలు



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చాలా కాలంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ లకు బకాయి పడిన 35 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎపిజిఇఎ (ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్‌కి ఆయన క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రానున్న రోజుల్లో ఇంకను ఉద్యోగులకు చెల్లించ వలసిన బకాయిలు ఉన్నందున ఇవన్నీ ప్రభుత్వానికి భారం కాకుండా 'బకాయిలకు భూమి ' అనే ప్రతిపాదనను ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు. వీటితోపాటు ఉపాధ్యాయ,ఉద్యోగ, పెన్షనర్ల ఇతర సమస్యలు కూడా వినతి పత్రం లో పొందు పరిచినట్లు తెలిపారు. ఇప్పుడు జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై చర్చించి పరిష్కరించాలని వినతి పత్రం లో కోరారు.

# ఘనంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ వర్మ జన్మదిన వేడుకలు





**భీమవరం, మేజర్న్యూస్:** భీమవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ పుట్టిన రోజు వేడుకలు పార్టీ నాయకులు,కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వినోద్ వర్మకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకును వినోద్ వర్మ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి,బీజేపీ నాయకులు నార్ని తాతాజీ,తోట గంగరాజు,దత్తు ప్రసాద్ ,వల్లిబిశెట్టి ప్రసాద్, అడబాల శివ,షేక్ మొహిద్దీన్, గోవర్ధన్ తోపాటు తెలుగుదేశం,జనసేనకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలో పాల్గొని వినోద్ వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కామినేని



**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం కాళ్లపాలెం పంచాయితీ చింతలమూరు గ్రామములో ఆకునూరి శివాజీ కుమారుడు ఆకునూరి వివేక్ బాబు జ్ఞాపకార్థం ఆకునూరి శివాజీ మరియు పీతల దొరబాబు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆకునూరి వివేక్ బాబు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్లు – 2026 ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మనిషి మన మధ్య లేకపోయిన ఇలాంటి కార్యక్రమాలు వల్ల కొన్ని సంవత్సరాలు సమాజంలో పేరు వినబడుతుందని ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు పెట్టడం అభినందనీయమన్నారు. ప్రధానంగా యువత క్రీడల పట్ల ఆసక్తిని చూపిస్తూ క్రీడల్లో పాల్గొనేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీవీ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 7 బార్లు లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపులు






**– జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం ఏలూరు జిల్లా ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రభుత్వం కేటాయించిన 7 మద్యం బార్లుకు 28 ధరఖాస్తులురాగా బార్ల కేటాయింపులు పక్రియను అర్జీదారులు సమక్షంలో నిబంధన మేరకు పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేశామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో 6 బార్లు,జంగారెడ్డిగూడెం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో 1 బారు మొత్తం 7 బార్లకు 28 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2026--28 మూడు సంవత్సరాలకు సంబంధించి బార్ల కేటాయింపులకు లాటరీ ప్రక్రియ ధరఖాస్తుదారులు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ నియమ, నిబంధనలు మేరకు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.జిల్లాలో లాటరీ పద్ధతిలో 7 బార్లును దక్కించుకున్న వారి జాబితా 1,బసు సాంబశివరావు 2, ఎరకల నాగ వెంకట కామాక్షి 3, సుంకర శ్రీదేవి 4, తల్లూరి శివ రామారావు 5, ఎర్రగోగు భాను ప్రకాష్ 6, ఆరేపల్లి సంతోష్ కుమార్ 7, మద్దుల జగదీశ్వర వేణుగోపాల్ లు ఉన్నారు.లాటరీ నిర్వహణ ప్రక్రియలో జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనరు బి.శ్రీలత, జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ అధికారి ఏ.ఆవులయ్య,ఎక్సైజ్ శాఖ సిఐలుజి.శ్రీకృష్ణ ధనరాజు, కె.శ్రీనుబాబు, ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు, సిబ్బంది, బార్లు దరఖాస్తుదారులు , తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ లేబరేటరీస్ ఇంటర్వ్యూలలో ఏడుగురు ఎంపిక




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బి ఆర్ ఆర్ అండ్ జి కే ఆర్ ఛాంబర్స్ డిగ్రీ పీజీ కళాశాలలో ప్రముఖ ఫార్మా కంపెనీ అయిన దివిస్ లేబరేటరీస్ ప్రాంగణ ఎంపికలు గురువారం నిర్వహించబడినవి ఈ ప్రాంగణం ఎంపికలకు 21మంది అభ్యర్థులు హాజరైనారు.వీరికి హెచ్ఆర్ లు సీహెచ్. పూర్ణప్రసాద్ ,శరత్ వ్రాత,మౌఖిక పరీక్షలు నిర్వహించినారు. 7 మంది విద్యార్థులును ఎంపిక చేసుకున్నారు.ఎంపికైన అభ్యర్థులకు 18 వేల నుండి 24 వేల రూపాయల వేతనముతో పాటుగా ఇతర సదుపాయంలు అందజేయబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు, కళాశాల సెక్రటరీ కే. సీతారామరాజు ,కళాశాల ట్రెజరర్ ఆర్ ప్రవీణ్ భాను,అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏబిఎస్ మూర్తి,నందుల సీతారామ రావు ,కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్స్ యు.జానకిరామయ్య ,మీనాలు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు వసూలు చేయాలి




**– పన్నులు కట్టడానికి సిద్ధంగా ఉన్నా ఉద్యోగుల్లో అలసత్వం**

**– ఆక్రమణలు తొలగించిన తర్వాతే రోడ్లు పనులు ప్రారంభించాలి**

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం పట్టణం లోసరి రోడ్డు లోని విష్ణు కన్వెన్షన్ నందు గురువారం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "పంచాయతీరాజ్ కార్యకలాపాలపై సమీక్ష" సమావేశానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో పన్నులు, పన్నేతర వసూలు, వర్మిక పోస్ట్ తయారీ, అందుబాటులో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు,పిజిఆర్ఎస్ ఫిర్యాదులు,ఐవిఆర్కాల్స్ అభిప్రాయ సేకరణ, తదితర అంశాలపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సకాలంలో పన్నులు వసూలు చేస్తేనే ప్రజలకు మరిన్ని మెరుగైన సర్వీసులను అందజేయగలుగుతామన్నారు. పన్నుల వసూలలో నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది అందరూ పన్నులు వసూళ్లులలో శ్రద్ధ కనబరచాలని, రానున్న మూడు రోజుల్లో మంచి ప్రగతి కనిపించాలన్నారు.డిప్యూటీ ఎంపీడీవోలు ఇన్చార్జులుగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. ఇంటి పన్ను, ఆస్తి పన్ను, కుళాయి పన్ను, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థల పన్నులు, ట్రేడ్ లైసెన్సులు,సెల్ టవర్స్, చెరువులు తదితర వేలం పాటల పన్నుల ప్రగతిపై అంశాల వారీగా సమీక్షించారు. పన్నులు వసూళ్లలో వెనుకబడిన పంచాయతీ సిబ్బందిని గట్టిగా నిలదీశారు. ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు వారానికి రెండు రోజులు గ్రామాల్లో పన్నులవసూళ్లపై పర్యవేక్షించాలన్నారు.

– పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ –కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ కూడా సరిగ్గా జరగటం లేదని, దీనిపై ప్రజాస్పందన లేదు అనేదే ఎక్కువ శాతం నమోదవుతుందన్నారు. చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలని ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.తూర్పు తాళ్ల, మరికొన్ని ప్రాంతాల్లో ఆవులు, గేదెలను ఇష్టానుసారం రోడ్లపై వదిలేయడంతో ఎంతోమంది ప్రమాదాలకు గురి అవుతున్నారు అన్నారు.సంబంధిత యజమానులకు నోటీసులు ఇచ్చి పశువులు రోడ్డు మీదకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.వీరవాసరం,పాలకొల్లుఎంట్రన్స్, తణుకు, గొల్లలకోడేరు తదితర ప్రాంతాల్లో ఎక్కువగారోడ్లపక్కన చెత్తకుప్పలు కనిపిస్తున్నాయన్నారు. రోడ్లు పక్కన చెత్త కుప్పలు కుప్పలుగా వేయకుండా పర్యవేక్షించాలి అన్నారు.ఎస్.డబ్ల్యూ.పి.సి నూరుశాతం వినియోగంలోనికి తీసుకురావాలని ఆదేశించారు. రోడ్లు వేసే ముందు ఎట్టి పరిస్థితుల్లో అక్రమణలను తొలగించిన తర్వాతనే రోడ్డుపనుల ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్ లో ఆక్రమణలు కారణంగా రోడ్లు ఇరుకుగా ఉండి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ఆక్రమణలను తొలగించాలన్నారు.ఎక్కడపడితే అక్కడ ఆక్రమిస్తేచూస్తూఊరుకోరాదని, ప్రారంభంలోనే అడ్డుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎన్. రామనాథ్ రెడ్డి, డిజిటల్ పంచాయతీ అధికారి ఐ.జ్యోతిర్మయి,డి ఎల్డి వో లు జి.రవి, ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రేట్ వన్ అండ్ టు పంచాయతి సెక్రటరీలు,జూనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపుగా పట్టాదారు పాసుపుస్తకాలు పరిశీలన

**– ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి : జేసి రాహుల్ కుమార్**



**ఉండి,మేజర్ న్యూస్:** పట్టాదారు పాసు పుస్తకం వెరిఫికేషన్, ఈకేవైసీ ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. గురువారం ఉండి తహసిల్దార్ కార్యాలయంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వెరిఫికేషన్, ఈకేవైసీ ప్రక్రియ నిర్ణీత గడువులోపుగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు కీలకమైన పట్టాదార్ పాస్ పుస్తకములు ఎలాంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటివరకు జరిగిన పట్టాదార్ పాసు పుస్తకములు వెరిఫికేషన్ వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, ఈకేవైసీ పూర్తికాని పాస్ పుస్తకాలు వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. వీఆర్వోలు రైతులతో నేరుగా సంప్రదించి పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించి ఈకేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్, భూమి వివరాలు, హక్కులు నమోదు వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి తప్పులు జరగకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కె.నాగార్జున, డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ రాజు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేలు, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కామినేని చొరవతో రూ.7.70 కోట్లతో రహదారికి శంకుస్థాపన



**మండవల్లి /కైకలూరు, మేజర్ న్యూస్,** లంక గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి కల గురువారం సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మండవల్లి మండలం ఇంగిలిపాకాలంక గ్రామంలో రూ.7.70 కోట్ల వ్యయంతో ఇంగిలిపాకాలంక నుంచి పెనుమాకలంక వరకు నిర్మించనున్న ఆర్ అండ్ బి నూతన రహదారి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడారు. లంక గ్రామాల ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. కూటమిని, తనను అఖండ మెజారిటీతో గెలిపించటంలో లంక గ్రామాల ప్రజలు చేసిన కృషి మరువలేనిదని, ఆ ఋణం తీర్చుకునే దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.లంక గ్రామాల సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని, రహదారి నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు బలే ఏసురాజు,ముంగర మల్లికార్జున రావు,ఎం. కె,కొల్లేరు సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి నిర్మాణం పూర్తయిన తరువాత ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రం ఆధ్వర్యంలో సిఎంఆర్ సెంట్రల్లో ఘనంగా క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా ప్రజలు పాల్గొని విశేష స్పందనను తెలిపారు. క్యాన్సర్ నివారణ, తొలిదశలో గుర్తింపు, సమయానుకూల చికిత్స ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం,అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేందుకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని ఆశ్రం హాస్పిటల్స్ సి.ఇ.ఓ డా॥ కె.హనుమంతరావు తెలిపారు.ఆశ్రం క్యాన్సర్ కేర్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. గౌతమ్ హరీష్ స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది,ఆయన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య ఆకర్షణగా కేవలం రూ.999కే “క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ’ ను ప్రారంభించారు.అందుబాటు ధరలో నాణ్యమైన క్యాన్సర్ పరీక్షలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్యాకేజీని రూపొందించిచారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆశ్రం క్యాన్సర్ కేర్ నిపుణ వైద్యులు డా.శైలజ సూర్య దేవర, సర్జికల్ అంకాలజిస్ట్, డా.చంద్రశేఖరరావు,సర్జికల్ అంకాలజిస్ట్, డా.కన్మణి వేలారాసన్, రేడియేషన్ అంకాలస్ట్,డా.సింధు దహగామ, మెడికల్ అంకాలజిస్ట, డా.బి.పి.వి సారథి, మెడికల్ అంకాలజిస్ట్ వారు వివిధ రకాల క్యాన్సర్లు, ప్రమాద కారకాలు,ప్రారంభ లక్షణాలు, అలాగే క్యాన్సర్ చికిత్సలో తాజా పురోగతులపై అవగాహన కల్పించారు.ఆశ్రం హస్పటల్ సీఈఓ మాట్లాడుతూ క్యాన్సర్ కేర్ సేవలను మరింత బలోపేతం చేయడం, అలాగే సమాజంలో అవగాహన కార్యక్రమాలను విస్తరించడంలో ఆశ్రం క్యాన్సర్ కేర్ నిబద్ధతతో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎన్. సూర్య చంద్రరావు హాజరయ్యారు. గౌరవ అతిథిగా అంబిక కృష్ణ ,అంబికా రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆశ్రం క్యాన్సర్ కేర్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందిస్తూ, ప్రజలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని జోడిస్తూ జుంబా డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు.

## జిల్లాలో 650 గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి

**– పశువులకు ఇన్సూరెన్స్ : ఇన్‌ఛార్జ్ జేడి గోవిందరాజు**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** జిల్లాలో 650 గోకులాల షెడ్లు నిర్మాణం పూర్తయిందని, 2124 పశువులకు ఇన్సూరెన్స్ చేసినట్లు పశు సంవర్ధక శాఖ ఇన్ ఛార్జ్ జాయింట్ డైరెక్టర్ గోవిందరాజు తెలిపారు. స్థానిక పశువుల ఆసుపత్రిని గురువారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రూ.1100ల దాన విత్తనాలను రూ. 550కి రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. 2024-25 సంవత్సరానికిగాను 1200 టన్నులు సప్లై లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికే 900 టన్నులు రైతులకు సప్లై చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రూ. 10 లక్షలు బడ్జెట్ ఇవ్వగా జిల్లాలో 674 పశువులకు ఇన్సూరెన్స్ చేశామని ఏజెన్సీ ప్రాంతంలో 194 పశువులకు ఇన్సూరెన్స్ చేయడం జరిగిందన్నారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు సీజన్ కి ముందుగానే ఇస్తున్నామని చెప్పారు. సీజనల్ వారీగా ముందుగానే టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పశు వైద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో ని ఆసుపత్రిలో మందుల కొరత తక్కువ ఉందని ప్రభుత్వానికి నివేదిక పంపించామని త్వరలోనే మందులు కూడా వస్తాయని ఆయన పేర్కొన్నారు.

## మెప్మా పీడీగా ఎం.రాజబాబు

**– జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వితో భేటీ**




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఎం.రాజబాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లో గురువారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు.రాజా బాబు విజయవాడలోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో ఆడిట్ మేనేజర్‌గా పనిచేస్తూ ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఎం.రాజబాబు నియమింపబడ్డారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం



**– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**

**వాసవి పెనుగొండ,మేజర్‌న్యూస్:** యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి,ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు.నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలననే సదుద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన ఉద్యోగ దిక్సూచి మెగా జాబ్ మేళా కార్యక్రమం ఎస్వికెపి అండ్ డాక్టర్ కె ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ లో గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ,యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల పై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలనే సదుద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కిల్ డెవలప్మెంట్ పేరుతో యువతీ యువకులను ప్రోత్సహించి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పనలో ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు మాట్లాడుతూ జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించామన్నారు.ఈ మెగా జాబ్ మేళాలో 604 మంది యువతీ యువకులు హాజరు కాగా 1213 పోస్టులకు ఇంటర్వ్యూలకు పోటీ పడగా 242 పోస్టులకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి.లోకమాన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మానవ వనరుల శాఖ ఏర్పాటు చేసిన ఈ మహత్తర కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్క సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు,కళాశాల యాజమాన్య జాయింట్ సెక్రెటరీ పెన్మత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు, మండల రెవెన్యూ అధికారి అనిత,కళాశాల యాజమాన్య కోఆప్షన్ సభ్యులు కుడిపూడి శ్రీనివాస్, పితాని వెంకట్, పెనుగొండ సర్పంచ్ శ్యామల సోని,ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాపై అసత్య ఆరోపణలు చేయవద్దు : వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మార్టేరు జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్టేరు వైస్ ప్రెసిడెంట్ కర్రి వేణు బాబు మాట్లాడారు. తనపై జరుగుతున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని ఆయన స్పష్టం చేశారు. సరైన ఆధారాలు ఉంటే నిరూపించాలని, దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు.మూడు కోట్ల రూపాయలు కాదు కదా,ఒక్క సెంటు స్థలం కూడా తాను తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నానని వేణు బాబు తెలిపారు. జగనన్న కాలనీ కోసం మొత్తం 8 ఎకరాలు 30 సెంట్ల భూసేకరణ జరిగిందని, ఎకరం భూమిని 55 లక్షల రూపాయల చొప్పున కొనుగోలు చేశామని చెప్పారు.మార్టేరు గ్రామంలో ఉన్న అఖిలపక్ష నాయకులతో రోటరీ క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేసి,ఎకరం భూమి ఎంతకు కొనుగోలు చేయాలి,అదనంగా లబ్ధిదారులపై ఎంత భారం పడుతుందో చర్చించిన తరువాతే కమిటీ ద్వారా లబ్ధిదారుల నుంచి మొత్తాన్ని సేకరించి రైతులకు చెల్లించామని వివరించారు.ఆ కమిటీలో తాను సభ్యుడిగా లేనని, ఎవరి దగ్గర నుంచి చిల్లిగవ్వ కూడా తాను తీసుకోలేదని వేణు బాబు స్పష్టం చేశారు. పదే పదే అధికారులు, లబ్ధిదారులను ఎంక్వైరీ పేరుతో ఇబ్బంది పెట్టవద్దని కోరారు. నిజం నిప్పులాంటిదని, నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు.ఇంటి పట్టాల పంపిణీ కూడా పార్టీలకు అతీతంగా జరిగిందని తెలిపారు. 2025వ సంవత్సరంలో కూడా ఈ విషయంపై విచారణ జరిగిందని, అధికారులే స్పష్టంగా తేల్చి చెప్పారని ఆయన పేర్కొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడటం అందరి బాధ్యత : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** ప్రపంచంలో ఎంతోఘనమైన, పవిత్రమైన హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం ద్వారకా నగర్‌లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించడమే కాకుండా అందులోని గొప్పతనాన్ని ప్రచారం చేయాలని అన్నారు. ఇతర మతాలలో ఉన్న నిబద్ధత హిందువులలో అంతగా కనిపించడం లేదని అన్నారు.ద్వారకానగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పి ఫోర్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి



**పెదవేగి, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తున్న వివిధ సర్వేలను ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోపు పూర్తిచేయాలని పెదవేగి ఎంపీడీవో నాగేంద్ర కుమార్ ఆదేశించారు. గురువారం మండలంలోని కవ్వగుంట సచివాలయాన్ని సందర్శించి సర్వేలు జరుగుతున్న తీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పి4 సర్వే తో పాటు, మిగిలిన సర్వేలను కూడా ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు పూర్తిచేయాలని సూచించారు. అనంతరం గ్రామాల పర్యటించి పారిశుద్ధ్య పనులను స్థానిక ఓటమి నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి షరీఫ్, కార్యదర్శి హేమంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు కొనసాగించాలి




**– తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన**

**నరసాపురం,మేజర్ న్యూస్ :** వి బిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని, నూతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని, వి బీ జి రాంజీ పేరును తొలగించాలని, నూతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన 90 శాతం నిధులను కోత విధిస్తుందన్నారు. భారత జాతిపిత అయిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న పేరును తొలగించి రాంజీ పేరుతో కొత్తగా చట్టాన్ని మార్చడం గాంధీజీని అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం అధికారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ,మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు, మండల కమిటీ సభ్యులు తెలగం చెట్టీసత్యనారాయణ, గుత్తుల శ్రీరామచంద్రుడు,కడలి రవి,కవురుశ్రీను,దొంగ భాస్కరరావు,పట్టణం కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు, నోములకొండ, కోడి లక్ష్మణ్, కోరాడు బద్రి,మంచిలి నీలకంతం,బూడిద జోగేశ్వరరావు, బుడితి ఇజ్రాయిల్,ఏనుగేటి కొండ లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతురాలికి వినికిడి యంత్రం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావం తురాలైన మారోతు లక్ష్మి రాజ్యంకు వినికిడి యంత్రం ఉపకరణాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందించారు.ఈ సందర్భంగా మారోతు లక్ష్మిరాజ్యం సైగల ద్వారా జిల్లా కలెక్టర్‌కు తన కృతజ్ఞతలు తెలియజేసారు. విభిన్న ప్రతి భావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ చట్టాన్ని ఉపసంహరించాలి




ఉండి, మేజర్ న్యూస్: గత 20 సంవత్సరాలు నుండి నిరుపేదలకు జీవనోపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను పునరుద్ధరించి నూతనంగా తీసుకు వచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాని సిపిఎం నాయ కులు డిమాండ్ చేస్తూ ఉండి తహసిల్దార్ కావడి నాగార్జునకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలకు జీవనోపాధిగా ఉన్న ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో 2.30 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టబద్ధమైన పని గ్యారంటీని వేతన భద్రతను కొత్తగా వచ్చిన వి బి జి రాంజీ చట్టం బలహీనపరుస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చీర్ల శేషు, నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు, వీరవల్లి మాధవరావు, నిమ్మితి కిషోర్, నక్కా వెంకటేశ్వర్లు, పెళ్లూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జి రాంజీ జి బిల్లును తక్షణమే రద్దు చేయాలి : సిపిఎం




**జంగారెడ్డి,మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పార్టీ మండల కమిటీ సభ్యులు జోడి సూర్యచంద్రం అధ్యక్షత వహించగా జి సూర్య కిరణ్ టౌన్ కమిటీ కన్వీనర్ పిఎస్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిరాంజీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి,దేశవ్యాప్తంగా అమలులో ఉన్న లిమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను యథావిధిగా, పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెం తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, పట్టణ నాయకులు, వంగ గోపి, మండల నాయకులు పిల్లి పోతురాజు, వై కృష్ణ,సత్యనారాయణ, నారాయణ, ఎం బాలయ్య, పిండం బజారు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాలలో భక్తులకు ఇబ్బందులు కలుగకూడదు





**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో 12.నుండి 16. వరకు జరగబోవు మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా పాలకొల్లు తాసిల్దార్ వారి కార్యాలయం నందు ఆర్డీవో మహాశివరాత్రి పై కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశారు ,ఈ సమావేశం నందు పాలకొల్లు తాసిల్దర్ ఎడ్ల దుర్గా కిషోర్, వివిధ డిపార్ట్మెంట్ వారికి వాళ్లు సూచనలు చేస్తూ భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా వారికి సౌకర్యంగా ఉండేటట్టు తొందరగా దర్శనం చేసుకునేటట్టు క్యూలైన్లు మెడికల్ డిపార్ట్మెంట్ కి ఫైర్ డిపార్ట్మెంట్‌కి మున్సిపల్ శాఖకి పలు సూచనలు చేశారు, భక్తులకు ఇబ్బంది కలువకుండా వారికి మెడిసిన్స్ గాని క్యూ లైన్స్‌లో ఆటంకం లేకుండా పోలీస్ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విద్యుత్తు అలంకరణలపై విద్యుత్తు డిపార్ట్మెంట్ వారిని ఎప్పటికప్పుడు పరిరక్షించవల సిందిగా తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు తహసి ల్దార్ వై.దుర్గా కిషోర్ మున్సిపల్ కమిషనర్ పార్థసారథి ,సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిని కుమార్,హెల్త్ ఆఫీసర్ ఫైర్ డిపార్ట్మెంట్ రాజ్ కుమార్,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ.ఈ బాబ్జి శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు,ఆలయ ధర్మకర్తలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు,

## సేవ,కృషి పట్టుదలకు దక్కిన ప్రతిఫలం

**– పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణ రెడ్డి**



**ఉండి, మేజర్ న్యూస్:** సేవకు ప్రతి రూపం, కృషి, పట్టుదలకు దక్కిన ప్రతిఫలం ఉండి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, లయన్ భూపతిరాజు హరనాధరాజు అని ఉండి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ద్వారంపూడి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఉండి తోటలో హరినాధరాజు స్వగృహంలో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రంగరాజు, హరనాధరాజులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్ రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ జిల్లాలో నాటకరంగం స్థితిగతులు మీద పరిశోధన చేసి మైసూరు యూనివర్సిటీలో రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా పొందిన రంగరాజు, ఉత్తమ రైతు, ఉత్తమ సమా సేవకు కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్న హరనాధ రాజులు లయన్స్ సభ్యులు కావటం లయన్స్ క్లబ్ కు గర్వకా రమని అన్నారు.నారాయణరెడ్డి,శివరామరాజు, రంగప్రసాద రాజు, జగన్నాధరాజు,కన్నెగంటి రూత్ కళ, వెంకటేశ్వరరాజు ఇరువురు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సత్తి బ్రహ్మారెడ్డి, కాగిత మహంకాళి, పాలతీర్థపు నరసింగ రావు, బుద్ధరాజు సుబ్బరాజు, పూసపాటి వెంకట్రామ రాజు, సాగిరాజు అప్పలరాజు, కూనపురాజు రామచంద్రరాజు, భూపతిరాజు వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

**– అమరావతి జేఏసీ జిల్లా అధ్యక్షులు ఐవివి సత్యనారాయణ**




**విజయవాడ /నరసాపురం,మేజర్ న్యూస్:** ఉద్యోగుల ందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు కృషి చేయాలని అమరావతి జేఏసీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, నరసాపురం తహసిల్దార్ ఐవివి సత్యనారాయణ అన్నారు. గురువారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జేఏసీ నాలుగవ ఆవిర్భావ మహాసభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర నూతన అధ్యక్షులుగా బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అమరావతి జేఏసీలో 90 డిపార్ట్మెంట్లకు సంబంధించిన ఉద్యోగులు కొనసాగుతున్నారని, ఆవిర్భావ సభకు ప్రభుత్వం సానుకూలంగా ఉండి స్పెషల్ లీవ్ మంజూరు చేసిందన్నారు. పిఆర్‌సి, ఇతర బకాయిలను సాధించుకునేందుకు సంఘ పెద్దలు, ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపి అమలు జరిగేలాగా ఐక్యంగా కృషి చేద్దామని అన్నారు. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్‌ల దృష్టికి ఉద్యోగుల సమస్యలను తీసుకువెళ్లారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి : సిఐటియు



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** 2025 నవంబర్ 21న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే అమల్లోకి వచ్చిన లేబర్ కోడ్స్ ను ఈ నెల 12 సమ్మెతో త్రిప్పి కొడదామని జిల్లా కమిటీ సభ్యులు ఎస్. వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని ఐకెపి డ్వాక్రా యానిమేటర్లు పెనుగొండ వెలుగు ఆఫీస్‌లో సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు షేక్ పాదుషా, వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదాల నివారణకు కఠిన నిబంధనలు

**– పెరుగుతున్న ప్రైవేటు బస్సు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ**



**ఏలూరు/ఢిల్లీ ,మేజర్‌న్యూస్ :** ఇటీవల వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలపై, ముఖ్యంగా ప్రైవేటు బస్సుల ప్రమాదాలు పెరిగిపోతుండటంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులపై బస్సు ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలు, రోడ్డు భద్రతా నిబంధనల వివరాలు కోరుతూ లోక్ సభలో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నించారు. దీనిపై కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సవివరంగా సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు,ముఖ్యంగా బస్సు ప్రమాదాల నివారణకు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామన్న కేంద్ర మంత్రి గడ్కరీ కేంద్ర మోటారు వాహనాల నియమాలు–1989 ప్రకారం, రవాణా వాహనాలు నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉండేట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు.మోటారు వాహనాలు చట్టం ప్రకారం ప్రతి బస్సులో అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు,ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్స్ వంటివి కలిగి ఉండాలి. అదేవిధంగా అంతర్రాష్ట్ర సర్వీసులు నడిపే వాహనాలకు ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ రూల్స్–2023 నియమాలను అమలు చేయాలి. ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం 19 రాష్ట్రాలు ,కేంద్ర పాలిత ప్రాంతాల్లో వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ పరికరాల విధానాన్ని అమలు చేస్తున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ తెలిపారు. ప్రైవేటు బస్సు ప్రమాదాల వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాత పూర్వకంగా వివరాలను అందించారు.

# విజయవంతంగా ఇన్నోమాన్ - 26 కార్యక్రమం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఇన్నోమాన్ '26 అనే రాష్ట్ర స్థాయి ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల విద్యార్థుల్లో నిర్వాహక నైపుణ్యాలు, ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలు వ్యవస్థాపక ఆలోచనలను పెంపొందించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందించింది. సెయింట్ థెరిసామహిళా కళాశాల కళాశాలఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,కళాశాల వాణిజ్య విభాగం మేనేజ్మెంట్ స్టడీస్ విశ్రాంత విభాగాధిపతి డాక్టర్ ఎ.ఉత్తమ దుర్గా దేవి హాజరయ్యారు. విద్యార్థులు తమ విద్యా వృత్తి పరమైన ప్రయాణాలలో ఆవిష్కరణ,పోటీ తత్వం,నైతిక నాయకత్వాన్ని స్వీకరించడానికి ఆమె కీలకోపన్యాసం ప్రేరణనిచ్చింది. మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం చేసిన కృషిని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ పి.మెర్సీ అభినందించారు. మేధోపరమైన ఫెస్ట్‌ను నిర్వహించినందుకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ పి.సునీలా రాణి విభాగాన్ని ప్రశంసించారు. పరీక్షల కంట్రోలర్, పీజీ డైరెక్టర్ డాక్టర్ సిస్టర్ ఎం.సుశీల ఇన్నోమాన్ '26 విజయవంతంగా నిర్వహించడాన్ని, విద్యార్థుల నిర్వాహక నైపుణ్యాలు, వినూత్న ఆలోచన, కమ్యూనికేషన్ సామర్థ్యాలు వృత్తి పరమైన విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. రాష్ట్రం లోని 25 కళాశాలల నుండి 200 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుముగింపు వేడుకకు వేద్యా వాస్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ మురళీ కృష్ణ చల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తన ప్రసంగంలోనేటి డైనమిక్ కార్పొరేట్ ప్రపంచంలో ఆవిష్కరణ, అనుకూలత నిరంతర నైపుణ్య అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం విభాగాధిపతి పి.విజయ లక్ష్మి నాయకత్వంలో,అధ్యాపకుల సహకారంతో ఈ ఫెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది.

# పదవులకన్నా ప్రజాసేవే ముఖ్యం







**– ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** పదవుల కన్నా ప్రజా శ్రేయస్సే తనకు ముఖ్యమని, ప్రజల హృదయాల్లో సేవ చేయడం ద్వారా సుస్థిర స్థానం సంపాదించడమే తన జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, ఈ విషయాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు 37వ డివిజన్ పత్తేబాదలో కార్పొరేటర్ నాయుడు పృథ్వి శారదా సోము ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే బడేటి చంటికి గురువారం రాత్రి అభినందన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత, మంత్రి లోకేష్ అహర్నిశలు పాటు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులు పై ఉందని స్పష్టం చేశారు. తనపై ఎంతో నమ్మకంతో 63 వేల భారీ మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల మనసులు కష్టపెట్టకుండా వారి అవసరాలు తీర్చాలన్నదే తన కర్తవ్యం అని చెప్పారు.పార్టీ కోసం నిరంతరం శ్రమ పడుతున్న వారికి ఏదో ఒక రోజు వారు అనుకున్న పదవి లభిస్తుందని ఈ విషయంలో ఎవరు నిరాశ చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా అధ్యక్షులు బడేటి చంటిని, నూతనంగా జిల్లా కమిటీలో నియమితులైన ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్లు కర్రి శ్రీనివాస్, వందనాల దుర్గాభవాని శ్రీనివాస్, టిడిపి నగర పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, నాయకులు ఎంఆర్‌డి బలరాం,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పలువురు క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇంచార్జిలు, వివిధ ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్లు, సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్ తో మాజీ మంత్రి 'కొట్టు' భేటీ



**భీమవరం / తాడేపల్లి గూడెం,మేజర్ న్యూస్;** భీమవరం రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో జరిగిన శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుని వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

## మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఇన్‌చార్జి రఘురామ్



**భీమవరం/ తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** భీమవరం రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడు వివాహానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు హెలిప్యాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు. స్థానిక పరిస్థితులపై కొద్ది సమయం చర్చించారు. రానున్న కాలంలో పార్టీ బలోపేతానికి కష్టపడతారు అని మాట ఇచ్చినట్లు సన్నిహితులు తెలియజేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఆశీర్వదించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి



**భీమవరం / నరసాపురం, మేజర్ న్యూస్:** శాసనమండలి చైర్మన్ కొయ్య మూసేన్ రాజు కుమారుడి వివాహానికి భీమవరం విచ్చేసిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణను ఆశీర్వదించారు. వివాహానికి విచ్చేసిన సందర్భంగా ఆమె జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నరసాపురంలో వైసీపీ పార్టీ స్థితిగతులను, మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు వెళ్ళండి. త్వరలో మన పార్టీ అధికారంలోకి వస్తుంది. పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి చైర్ పర్సన్ కు సూచించారు.

## మానసిక ప్రశాంతతకు యోగ దోహదం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సర్.సి.ఆర్. రెడ్డి పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం యోగ అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరుకు చెందిన పారిశ్రామికవేత్త దత్తక్రియ యోగ గురు వేణుగోపాల్ లునాని మాట్లాడుతూ యోగ మన శరీరం, మనసు మధ్య సమతుల్యతను కల్పించే ప్రాచీన భారతీయ విద్య అన్నారు.యోగ మన ఆరోగ్యం మానసిక ప్రశాంతత మెరుగు పరచడంలో గొప్ప పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్ధినీ విద్యార్థులకుయోగ క్షణ గురు సాంబశివరావు ద్వారా వివిధ యోగ ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరువురు యోగ గురువులను కళాశాలప్రతినిధులు సన్మానించారు. ఇంకా ఈకార్యక్రమంలో సర్‌సి.ఆర్ రెడ్డి పీజీకళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, పీజీ కోర్సుల డైరెక్టర్ డా.వి.ఆర్.యన్. బాబు యలమర్తి, ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ డా. జి రాము, కార్యక్రమ కో–ఆర్డినేటర్ డా. తేర రాజేష్ అధ్యాపకులు పాలి సుబ్బారావు, యం. ఉపేంద్ర, యం.రాజు, డా.జి.ఆర్.ఎస్. ఎస్ యువప్రవీణ్, పిఅపర్ణ, టి లక్ష్మీ ప్రియాంక, జి లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.